ఏపీఈపీడీసీఎల్ సీవీఓగా బాధ్యతలు స్వీకరించిన కింజరాపు రామకృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : ఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియమించబడిన కింజరాపు రామకృష్ణ ప్రసాద్ శనివారం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని విజిలెన్స్ విభాగం లో సివిఓగా కింజరాపు రామకృష్ణ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి సర్కిళ్ల వినియోగ దారులు దీర్ఘకాలంగా పరిష్కారం కాని విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, విద్యుత్ చౌర్యానికి సంబంధించిన ఫిర్యాదులను నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి తెలియచేయవచ్చని తెలిపారు.

ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా వ్యవహరించండి

అగనంపూడి ఇసుక డిపోను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా

విశాలాంధ్ర – గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా వ్యవ హరించాలని, ప్రక్రియను సజావుగా నిర్వ హించాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన ఇసుక డిపోను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి సంద ర్శించారు. అక్కడ అనుసరిస్తున్న విధానాలను, అవలంబిస్తున్న పద్ధతులను పరిశీ లించారు. ఇసుక నిల్వలు, సరఫరా విధానం, బుకింగ్ ప్రక్రియ ఇతర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోడింగ్, బుకింగ్ ప్రక్రియలు వేర్వేరుగా నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన సమీపంలో ఉన్న వినమడక సచి వాలయాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. బిల్ బుక్కులను, రసీదు బుక్కులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇసుక సరఫరా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగురూకత వహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 58 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ క్రమంలో ఇసుక కోసం వచ్చిన పౌరులతో ముకేశ్ కుమార్ మీనా మాట్లా దారు. అక్కడ పరిస్థితుల గురించి, అధికారులు, సిబ్బంది సహకారం ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, మైన్స్ విభాగం అధికారులు, సిబ్బంది వారి వెంట ఉన్నారు.

ఉన్నత విద్యమండలి సదస్సులో పాల్గొన్న ఏయూ అధికారులు

విశాలాంధ్ర – విశాఖపట్నం : ఉన్నత విద్యమండలి వర్చువల్ విధానంలో నిర్వహించిన సదస్సులో ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు పాల్గొ న్నారు. డిగ్రీ కోర్సుల డిజిటలైజేషన్, డాక్యు మెంట్‌ల డిజిటలైజేషన్ తదితర అంశాలపై ఉన్నత విద్యమండలి ఇంచార్జి చైర్మన్ ఆచార్య కె.రామ మోహన రావు చర్చించారు. సదస్సులో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, కంప్యూటర్ సెంటర్ డీన్ ఆచార్య భాస్కర రెడ్డి పాల్గొన్నారు.

సెల్ ఫోన్ కౌంటర్ వద్ద అధిక మొత్తం వసూలు

విశాలాంధ్ర – సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి స్వామివారి దేవస్థానం సెల్ ఫోన్ కౌంటర్ వద్ద అధిక మొత్తం వసూలు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఏఈఓ నరసింగరావు గుర్తించారు. సదరు కౌంటర్ వద్ద ఉన్న నగదు లెక్కించగా రూ.900లు అధికంగా కౌంటర్ లో ఉన్నట్లు ఏఈఓ గుర్తించారు. కౌంటర్ వద్ద అక్రమ వసూలు పాల్పడిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అయన తెలిపారు.

సెప్టెంబర్ ఒకటి నుంచి ఏఐటియూసీ జాతీయ సమితి సమావేశాలు

3న సరస్వతీ పార్కు నుంచి కార్మిక ప్రదర్శన

విశాలాంధ్ర – గాజువాక : సెప్టెంబర్ ఒకటి నుంచి మూడు రోజుల పాటు ఉక్కు నగరం గురజాడ కళా క్షేత్రం లో ఏ.ఐటియూసీ జాతీయ సమితి సమావేశాలు జరుగుతున్నాయని ఏ.ఐటియూసి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతీయ సమితి ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఎస్ జె అచ్యుతరావు తెలిపారు. ఏఐటియూసి జిల్లా సమితి ఆధ్వర్యం లో గాజువాక ఎస్.బిటి హెూటల్ లో శనివారం మీడియా సమావేశం జరిగింది. సమావేశంలో అచ్యుతరావు మాట్లాడుతూ ఉక్కు నగరం లో జరుగుతున్న ఏఐటియూసి జాతీయ సమితి సమావేశాలకు దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాలనుంచి 370 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు అని అన్నారు. సమితి సమావేశాలు ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 3 న నగరం లోని సరస్వతీ పార్కు నుంచి కార్మిక ప్రదర్శన, జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. మూడు రోజుల సమావేశాలలో ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని, ఉక్కు ఐరన్ ఓర్‌తో పాటు ఉక్కు కర్మాగారం మనుగడకు అవస ర మైన అన్ని చర్యలు చేపట్టాలని తీర్మానాలు చేస్తామని అన్నారు. సంఘటిత ,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పై చర్చిస్తామని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు . జాతీయ సమితి సమావేశాలు వేదికగా కార్మికుల హక్కుల కోసం పోరు సాగిస్తామని అన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె స్టాలిన్, జిల్లాఏఐటియూసి నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, కె.రాజబాబు, జి.ఆనంద్, తాంధ్ర కనక రాజు, వి.దుర్గారావు, కె.పోతన్న, అప్పారీ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

కొత్త రైళ్ళకు ప్రతిపాదనలు, అమృత్ భారత్‌తో రైల్వే స్టేషన్ల ఆధునికికరణ చేయాలి

విశాఖ - బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు నడపాలి - విశాఖ రైల్వే డిఆర్‌ఎం కార్యాలయంలో ఎంపీ శ్రీ భరత్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : విశాఖపట్నం డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం శ్రీభరత్, స్థానిక శాసన సభ సభ్యులతో కలసి రైల్వే కు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు ఈ సమావేశంలో ప్రస్తుతం విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులు, రైల్వే లైన్ల అభివృద్ధి, కొత్త రైళ్ల ప్రతిపాదనలు, తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అమృత్ భారత్ స్కీం కింద విశాఖపట్నం, సింహాచలం, కొత్తవలస స్టేషన్లకు మంజూరైన నిధులు, వాటి పనుల పురోగతిని, ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ రవాణా మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విశాఖపట్నం లోని పోర్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర పరిశ్రమలు రైల్వే మార్గాల ద్వారా భారీగా రవాణా చేస్తున్న నేపథ్యంలో, ప్రత్యేక లైన్ల ఏర్పాటుకు, రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు. దువ్వాడ స్టేషన్ లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కు స్టాప్ ఇవ్వాలనే ప్రతిపాదనను కూడా అధికారుల ముందుకు ఉంచారు. దీనిపై సానుకూల స్పందన లభించింది. ఇది దువ్వాడ ప్రాంత ప్రయాణికులకు అనేక ప్రయోజనాలను అందిస్తుందని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం-బెంగళూరు మధ్య ప్రత్యేక రైలును వారంలో మూడు రోజులు నడపాలని, వీలైనంత త్వరగా ఈ సర్వీసును ప్రారంభించాలన్న ప్రాధాన్యతను , విశాఖ లోని వివిధ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ ను రైల్వే అధికారులకు ఆయన వివరించారు. ఇది రెండు నగరాల మధ్య రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడమే కాకుండా, ఆర్థిక, వ్యాపార సంబంధాలను కూడా బలపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ పై కూడా ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. రైల్వే జోన్‌కు సంబంధించిన పనులు, కేటాయించిన నిధులు, భూమి కేటాయింపు తదితర విషయాలను సమీక్షించారు. రానున్న రోజుల్లో జోన్ అభివృద్ధి పనుల పురోగతిపై మరింత స్పష్టత ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గాజువాక లో రైల్వే కు సంబంధించిన పనుల గురించి చర్చించారు. తుంగ్లాం భూ సమస్య, వడ్లపూడి వద్ద రైల్వే డ్రైనేజీ సమస్య వంటివి, సింహాచలం, మర్రిపాలెం, గోపాలపట్నం, కంచరపాలెం వంటి ప్రదేశాల్లో రైల్వే కు సంబంధించిన పలు అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, విశాఖపట్నం పార్లమెంటరీ అధ్యక్షులు గండి బాబ్జి, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు , ఈ సమావేశం లో డివిజన్ రీజినల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్, డివిజనల్ ఇంజ నీర్ జగదీశ్వర రావు , డివిజన్ ఆపరేషన్స్ మేనేజర్ తన్మయ్, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ ఇంచార్జి సునీల్ పాల్గొన్నారు.

కృష్ణాష్టమి సంబరాలు

అలరించిన శ్రీకృష్ణ సత్యభామ గోపికల వేషధారణలు

విశాలాంధ్ర – అనందపురం : మండలంలోని లోడగలవానిపాలెం పంచాయతీ నేలతేరు గ్రామంలో శ్రీ దుర్గా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణ సత్యభామ గోపికల వేషదారుణాలు ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుడు, సత్యభామ గోపికలు వేషధారణలో విద్యార్థులు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, భగవద్గీత శ్లోకాలు ఆలపించి కోలాటం నృత్యాలు ప్రదర్శించారు. అనంతరం ఉట్టికొట్టే సంబరం జరుపుకొని ఈ వేడుకలను ముగించారు. ఈ సంబరాలకు యువ నాయకులు సినీ దర్శకులు ఉమా నారాయణ ఫౌండేషన్ చైర్మన్ బమ్మిడి శ్రీ తారక్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపి ఇటువంటి కార్యక్రమం ప్రతి పాఠశాలల్లో తప్పకుండా జరుపుకోవాలని, ప్రపంచాన్ని ధర్మం వైపు నడిపించే కృష్ణ తత్వాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని తెలియజేశారు, ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ ధరపురెడ్డి శ్రీధర్, ప్రిన్సిపల్ భాగ్య అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

ప్రచారం కోసం తాపత్రయ పడుతున్న జగన్

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విమర్శ

విశాలాంధ్ర – విశాఖ సిటీ : ప్రచారం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెగ తాపత్రయ పడుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి వి రామ్ విమర్శించారు. చికిత్స పొందుతున్న ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువమంది బాధితులు ఉన్న ఆస్పత్రికి వెళ్లేందుకు జగన్ కు తీరిక లేదా అని ప్రశ్నించారు. "కోడిగుడ్ల శాఖ" మాజీ మంత్రి ఇంటికి వెళ్లి ఫ్యామిలీ ఫోటోలు, సెల్ఫీలతో జగన్ పైశాచిక ఆనందం పొందడానికి తీరిక ఉందా అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 24 గంటల్లో స్పందించి చర్యలు చేపట్టారన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. బాధితులందరూ త్వరగా కోలుకుని ఇంటికి క్షేమంగా చేరుకోవాలని ఆకాంక్షించారు. కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారని తెలియజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, డాక్టర్ కే. సురేష్ బాబు, మన్యం ధీరుడు నిర్మాత, హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ, తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు ఉన్నారు.

సెజ్‌లపై ప్రభుత్వ విధానాలలో మార్పులు అవసరం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ లేఖ

విశాలాంధ్ర – విశాఖ సిటీ : సెజ్‌లపై ప్రభుత్వ విధానాలలో, వైఖరిలో మార్పులు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈ ఏ ఎస్ శర్మ శనివారం ఒక లేఖ ద్వారా తెలియజేశారు. ఇటీవల అచ్యుతాపురం సెజ్ లో జరిగిన ప్రమాదం మొట్టమొదటి కాదన్నారు. సెజ్ లో ఎసెన్స్ యూనిట్ లో జరిగిన ప్రమాదంలో 17 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం, ముప్పై మందికి పైగా కార్మికులు తీవ్రంగా గాయపడడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఆలస్యం చేయకుండా బాధితులైన కార్మిక కుటుంబాలను స్వయంగా పరామర్శించి, వారికి నగదు రూపంలో సహాయాన్ని అందించడం హర్షణీయం అన్నారు. పక్కనే ఉన్న ఫార్మాసిటీ లో, సినర్జీస్ యూనిట్‌లో ఇంకొక ప్రమాదం జరిగి, అక్కడ నలుగురు కార్మికులు గాయపడడం దురదృష్ట కరమన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో, రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల్లో పరిశ్రమలు నిర్మించి వాటి నుంచి పెద్ద మొత్తంలో ఆదాయాలు సంపాదించి కార్మికుల సంక్షేమం, పరిసర ప్రాంతాల రక్షణ బాధ్యతలను ఆయా కంపెనీల యాజమాన్యాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. అందుకు ఈ ప్రాంత నాయకుల సహకారం అందుతుందని పేర్కొన్నారు. అటువంటి పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల వలన ప్రజల ప్రాణాలకు హాని కలగడమే కాకుండా, ఆ యూనిట్లు వెదజలుతున్న కాలుష్యం కారణంగా, ప్రజల ఆరోగ్యానికి కూడా హాని కలుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం లో పని చేస్తున్న రసాయన పరిశ్రమలలో, వైజాగ్‌లో ఉన్న ఎల్జి పాలిమర్స్ లో, పరవాడ ఫార్మాసిటీలో, నక్కపల్లి దగ్గర హెటిరో డ్రగ్స్ యూనిట్‌లో, పాయకరావుపేట దగ్గర డెక్కన్ కెమికల్, అచ్యుతాపురం సెజ్ లో ఉన్న యూనిట్లలో, నిరంతరం జరుగుతున్న ప్రమాదాలు చూస్తే పరిశ్రమల యాజమాన్యాల నేర చరిత్ర గురించి, వారి మీద చర్యలు తీసుకోని అధికారుల నిర్లక్ష్యం గురించి అర్థమవుతుందని తెలియజేశారు. గత ఆరు సంవత్సరాల్లో రాష్ట్రంలోని వివిధ ఫార్మా కంపెనీల్లో జరిగిన ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి లేఖలో వివరంగా పేర్కొన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి : జడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనలో బాధితులకు సరైన అంబులెన్సు సదుపాయం లేక బస్సుల్లో తరలించడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఉన్నచోట్ల ప్రభుత్వం,యాజమాన్యంతో మాట్లాడి ఆసుపత్రులు, అంబులెన్సుల సదుపాయం కల్పించేదిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అయితే కోటఉరట్ల మండలం కైలాసపురం సంఘటన, ఎసెన్షియా ఫార్మా ఘటన సమయంలో బాధితుల పట్ల వైద్యుల చూపిన తీరు ప్రశంసనీయమని ఆమె కితాబిచ్చారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగాయి.గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ పనులు, ప్రణాళికలు, ఆర్థిక సాయం, వైద్య ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరిగింది.సమావేశాల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ముందుగా చదివి వినిపించారు. వాటిపై సభ్యులు పలు ప్రశ్నలు వేయగా ఆయా శాఖల అధికారులు బదులిచ్చారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ గిరిజన ప్రాంతంలో చేయూత పథకం కొందరికి అంద లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు చెందిన బిల్లులు చెల్లించలేదని, ఇదివరకే దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్త గృహాలు మంజూరుకాలేదని కూడా ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిని మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయాలని చైర్ పర్సన్ సంబంధిత అధికారులను కోరారు. గత ప్రభుత్వంలో మంజూరుచేసిన గృహ పథకాలు కొనసాగుతాయని, పెండింగ్ లో ఉన్న గృహ లబ్ధిదారులు ఈకెవైసి తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాల్సి ఉందని అధికారులు చైర్ పర్సన్ కు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో సిల్వర్ ఓక్ తో పాటు వాణిజ్య పంటలను ప్రోత్సాహించాలని, కాఫీతో పాటు జీడీ, మిరియాల పంటలు పండించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో 5వ స్థాయీ సంఘం చైర్ పర్సన్ ఈర్లె అనూరాధ,జిల్లా పరిషత్ సీఈఓ డి. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జడ్పీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీ లించారు. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. డైమండ్ జూబ్లీ స్టేడియంలో మెయిన్ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో అక్కడ పరిస్థితులను గమనించారు. ట్రాక్ పునరుద్ధరణ, బారికేడింగ్, లైట్లు, టెంట్లు, క్యూలైన్ల సునిశితంగా పరిశీలించారు. అధికారులు, ఇతర సిబ్బంది ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న వసతి కేంద్రాన్ని, ఎంపిక సమయంలో కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కౌంటర్లను చూశారు. ర్యాలీ ప్రారంభం నాటికి పనుల్లో పెండింగ్ లేకుండా ముందుగానే పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎంపిక ప్రక్రియకు వచ్చే వారికి ముందస్తు సమాచారం తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఈపీడీసీఎల్, స్పోర్ట్స్, వైద్య తదితర విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, ర్యాలీని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

ఎంఐజి లే అవుట్‌లను పరిశీలించిన వీఎంఆర్డీఏ ఎంసీ

విశాలాంధ్ర – విశాఖ : వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ కెఎస్ విశ్వనాథన్ శని వారం ఎన్ హెచ్ –16 నుంచి దివీస్ ల్యాబ్స్ వరకు ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆర్డీపీ గ్రౌండ్ పొజిషన్ ని పరిశీ లించారు. అన్నవరం గ్రామంలో సంస్థకు చెందిన భూములను, కొంగవానిపాలెం ఏపీఐఐసీకి చెందిన లే అవుట్, రఘుమండలో 22 ఎకరాలు, జియ్యన్నవలసలో 12.30 ఎకరాలు, గరివిడిలో 22 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఎన్టీఆర్ ఎంఐజి స్మార్ట్ టౌన్ షిప్ లేఅవుట్లలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించి, ఇంజనీర్లకు తగు మార్పులు, చేర్పులు సూచించారు. విజయనగరం పట్టణంలోని ఆనందగజపతి ఆడిటోరియం సందర్శించారు. ఈ పర్యటనలో ముఖ్య ప్రణాళికాధికారి సంజయ్ రత్నకుమార్, ప్రధాన ఇంజనీర్ వి.భవానీశంకర్, ఎస్ ఈ ఎం. బలరామరాజు, ప్లానింగ్ అధికారి వెంకటేశ్వరరావు, సహాయ ప్రణాళికాధికారి నాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్ బొట్టా శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ అప్పారావు, మూర్తి, ప్లానింగ్ అధికారులు శాస్త్రి, సర్వేయర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర – కొమ్మది : మధురవాడ బక్కన్నపాలెం రోడ్డు లో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రీ– ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు వేసిన గోపికల వస్త్రధారణ అలాగే కృష్ణుడి వేషధారణ చూపరులను ఆకటు కున్నాయి. అంతేకాకుండా కృష్ణాష్టమి సందర్భంగా సంప్రదాయ బద్ధంగా జరుపుకుంటున్నటు వంటి ఉట్టికొట్టడం కన్నుల పండుగగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ మాట్లాడుతూ భారతదేశము సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమని, పండుగలు సర్వ మానవాళిని ఒకే త్రాటిపై నడిపిస్తూ ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తూ ఉంటాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, జోనల్ ప్రైమరీ ఇన్చార్జ్ శైలజ, ప్రైమరీ ఇన్చార్జ్ దుర్గా, ప్రీ– ప్రైమరీ ఇన్చార్జ్ దీప్తి మరియు ఉపాధ్యాయునీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో పదోన్నతుల కల్పించడంలో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేయాలి



జేఏసి చైర్మన్ పాలకి శ్రీనివాసరావు



విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : క్యాచ్ అప్ రూల్‌పై విద్యుత్ సంస్థలో సుప్రీంకోర్టు /హైకోర్టు లు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బిసి , ఓ.సి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రమోషన్ ల్లో రిజర్వేషన్లు లో జరగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ సుప్రీం కోర్టు గతము లో నాగరాజ్ , జెర్నాల్ సింగ్ కేసులు ద్వారా కొన్ని ప్రొసీజర్ లు, పారామీటర్స్ ఫాలో అవ్వాలని తీర్పులు ఇచ్చిందన్నారు. ఈ రెండు జడ్జిమెంట్స్ అధారంగా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హై కోర్టు డబ్ల్యు పి 4414 ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రమోషన్లు ఇచ్చేటప్పుడు కొన్ని పెరామీటర్స్ ఫాలో అవ్వాలని , రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ద్వారా ప్రమోషన్స్ పొందిన రిజర్వడ్ ఉద్యోగికి ఇన్ అడ్డిక్వాసి ఉంటే తప్ప తరువాత ప్రమోషన్ ను కాన్సిక్యుషియల్ గా సినియార్టీ ఇచ్చి ప్రమోషన్స్ ఇవ్వకుండా క్యాచ్ అప్ రూల్ ఫాలో అవ్వాలని, ఎం .నాగరాజ్ కేసు లో చెప్పిన విదముగా కొన్ని ప్రమాణాలను పాటిస్తూ మాత్రమే ప్రమోషన్ల ఇవ్వాలని తీర్పును ఇచ్చిందన్నారు. ఈ తీర్పును అధారంగా తెలంగాణా సెక్రెటరియేట్ లో రివ్యూ చేసి కొంతమంది సినియార్టీ ని రివైస్ చేసి రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఈ అంశము పై రెండు రాష్ట్రల్లో ఉన్న అనేక డిపార్టుమెంట్స్‌లలో పనిచేస్తున్న బి .సి %ఒ% ఓ.సి ఉద్యోగులు కోర్టుల్లో కేసులు వేయగా రెండు తెలుంగు రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు ప్రమోషన్ల లొ రిజర్వేషన్లు ఇచ్చేటప్పుడు, ఈ అంశాలన్నీ పరిశీలించి 2011 నుండి రివ్యూ పదోన్నతులు ఇవ్వాలని తీర్పులు ఇచ్చారన్నారు. ఈ తీర్పు అమల చెయ్యని నేపద్యములో విద్యుత్ బి.సి, ఓ.సి ఉద్యోగుల సంక్షేమ సంఘాలు రెండు రాష్ట్రల్లో కంటెంప్ట్ ఫైల్ చెయ్యగా తెలంగాణా లో అన్ని రకాల ప్రమోషన్లను నిలిపివేసి రివ్యూ చేస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ లో ఒక వర్గానికే కొమ్ముకాసి మిగతా వర్గాలను దూరముచేసుకొన్న గత ప్రభుత్వ ఆదేశాలతో, కమిటీల పేరుతో కాలయాపన చెస్తూ పాత పద్దతిలోనే ప్రమోషన్లను ఇస్తూ పోతున్నారని ,కంటెంప్ట్ ఆఫ్ కోర్టు ఉన్న నేపద్యములో ప్రమోషన్లను వెంటనే ఆపి కోర్టు తీర్పు ప్రకారం 2011 నుండి రివ్యూ చేసి క్యాచ్ అప్ రూల్,మెరిట్ ప్రకారం ప్రతిభ, సీనియారిటీ ఉన్న బి.సి, ఓసీ, మైనారిటీ, కొంత మంది ఎస్.సి, ఎస్.టి ఉద్యోగులకు న్యాయము చేయాలని అంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, విద్యుత్ యాజమాన్యానికి తెలియ జేస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు.

వెంటనే కోర్టు తీర్పును అమలు చెయ్యాలని డిమండ్ చేస్తూ విజయవాడలో జరిగిన ఒక స్థానిక హెూటల్ లో ఉద్యోగ సంఘాలు అంతా సమావేశమై చర్చించ మ న్నారు. ఈ సమావేశములో విద్యుత్ సంస్థల్లో ప్రమోషన్లలొ రిజర్వేషన్‌లలో బి.సి, ఓ.సి, మైనారిటి ఉద్యోగులకు జరగుతున్న అన్యాయంపై సుదీర్ఘ సమావేశము తరువాత ఈ అంశాలపై పోరాడటానికి ఒక జాయింట్ యాక్షన్ కమిటిగా ఏర్పాటు చేస్తామ న్నారు. ఈ జాయింట్ యాక్షన్ కమిటీకి. చైర్మన్ గా పోలాకి శ్రీనివాసరావు, జనరల్ సెక్రట్రీ గా శ్రీమతి వి.అనురాధ, కన్వీనర్‌గా కె.శ్రీనివాస్, కో.కన్వీనర్‌గా .ఎం రామకృష్ణ ఎన్నికైనారు మెరిట్ సినియార్టీ , క్యాచ్ అప్ రూల్ పై వేసిన కమిట్టీ రిపోర్ట్స్ ను బహిర్గతము చేసి వెంటనే వాటిని కొర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని డి మాండ్ చేస్తూ అమలు చెయ్యని పక్షంలో వాటిపై గట్టిగా సమిష్టి పోరాటం చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. త్వరలొ ఈ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పటు చేసి విధి విధానాలు తెలియజే స్తామ న్నారు. ఈ పోరాటానికి విద్యుత్ బి.సి, బీసీ, మైనారిటీ ఉద్యోగులు సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు అందించాలని ఒక ప్రకటన ద్వారా క్షిప్తి చేశారు.

గౌరవనీయులైన అంధ్రప్రదేశ్ రాష్ట్ర వినయోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ F.A.NO.230/2023

BETWEEN :
పిల్లాల నాగరాజు
S/o రామునాయుడు, హిందూ
వయసు 34 సం.లు
డోర్ నెంబరు 6-34, వెంకన్న పాలెం, చోడవరం,
విశాఖపట్నం - 531036
పిటిషన్/అప్పిలుదారు/ ఫిర్యాదుదారు
మరియు
2.AVIVALIFE INSURANCE COMPANY ind pvt. branch manger
బ్రాంచ్ ఆఫీసు డోర్ నెంబర్, 47-1-8, 3వ అంతస్తు ఇన్సర్ సత్య కాంప్లెక్స్ మెయిన్ రోడ్ ద్వారాకా నగర్
విశాఖపట్నం - 530016.
.....ప్రతినిధి

పై కమిషన్ వారి ఉత్తరవులు మేరకుపైన తెలిపిన వాజ్యము తమ హాజరు కోసం 11-09-2024కి పోస్టు చేయబడింది.

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, అశోక్ నగర్ విజయవాడ ముందు మీరు 11-09-2024 ఉదయం 10:30 గంటలకు వ్యక్తి గతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావచ్చు. హాజరు కాని పక్షంలో పై వాజ్యము విమర్శన చేసి తీర్మానించ దగునని మీరు తెలుసు కోగలరు.

F.A.NO. 230/2023 రాష్ట్ర కమిషన్ ఆదేశం మేరకు ఈ నోటీసు జారీ చేయబడింది.

S/d-మన్నే హరిబాబు న్యాయవాది,
27-6-84, 2వ అంతస్తు, శ్రీకృష్ణ ఎస్టేట్ ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట,
విజయవాడ 520002, AP,
సెల్ : 9440482681

పరిశ్రమల్లో తప్పనిసరిగా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి : కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కార్మికులు, ఉద్యోగుల భద్రతకు, రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ పరిశ్రమలను నిర్వహించాలని, పని చేసే చోట వారికి అన్ని రకాల వసతులూ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వారం రోజుల్లోగా జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, లోటుపాట్లను గుర్తించి సరి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని చోట్లా మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని, ప్రమాదాలపై కార్మికులకు, సమీప నివాసితులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి కంపెనీ పరిశరాల్లో అలారం సిస్టం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో జిల్లాలోని 57 పరిశ్రమల నిర్వాహకులతో జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి శనివారం సాయంత్రం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు ప్రశాంత వాతావరణంలో.. ధైర్యంగా ఉద్యోగం చేసుకునేలా నిర్వాహకులు, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పని చేసే చోట వారికి అన్ని రకాల వసతులూ కల్పించాలని, అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స చేయడానికి కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, పారామెడిక్ సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. సేఫ్టీ ప్రోటోకాల్ పాటిస్తూ నైపుణ్యం కలిగిన ఒక ఇన్ ఛార్జిని కూడా నియమించుకోవాలని సూచించారు. అనుకోని ఘటనలు సంభవించినప్పుడు స్వీయ రక్షణ పొందేలా కార్మికులకు, ఉద్యోగులకు శిక్షణ ఇప్పించాలని చెప్పారు. అలాగే అధికారులు నిబంధనల అమలు విషయంలో రాజీపడొద్దని హితవు పలికారు. ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న వారి సంరక్షణ బాధ్యత మనందరిపైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సమాచార మార్పిడి, ప్రమాద నివారణ సూచనలను పంచుకోవడానికి వీలుగా ఒక పోర్టల్ క్రియేట్ చేస్తామని, అందరికీ లాగిన్ ఐడీలు ఇస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని రకాల పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. లాభాపేక్ష కాకుండా కార్మికుల సంక్షేమం, రక్షణను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని హితవు పలికారు. జిల్లాలోని 57 పారిశ్రామిక యూనిట్లలో సంబంధిత విభాగాల అధికారులు తరచూ తనిఖీలు చేపట్టాలని, లోపాలుంటే తక్షణమే సరిదిద్దేలా యాజమన్యాలకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. త్వరలోనే జాయింట్ తనిఖీ బృందాన్ని నియమిస్తామని, గడువు లోగా చేపట్టాల్సిన సేఫ్టీ ఆడిట్, మాక్ డ్రిల్, కనీస వసతుల కల్పన చేశారా లేదా అనే అంశాలను ఆ బృందం పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. వారం రోజుల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి గుర్తించిన అంశాల మేరకు చర్యలు చేపట్టాలని, సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని చోట్లా కార్మికులను, సమీప నివాసితులను భాగస్వామ్యం చేస్తూ మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని సూచించారు. తరచూ మెడికల్ క్యాంపులు పెట్టాలని చెప్పారు. అక్టోబర్ నెలాఖరికి అన్ని రకాల వసతుల కల్పన ప్రక్రియను ఆయా పరిశ్రమల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎన్.జి.టి. ప్రమాణాలకు అనుగుణంగా వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియను నిర్వహించాలని చెప్పారు. కొంతమంది నేరుగా వ్యర్థాలను కాలువలు, సముద్రంలో వేస్తున్నారని దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు.

స్వీయ రక్షణపై కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కల్పించాలి : సీపీ
పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతిస్పందన, స్వీయ రక్షణపై కార్మికులు, ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సూచించారు. హౌ టు రియాక్ట్ అనే అంశంపై ప్రత్యేకంగా చెప్పాలన్నారు. ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సేఫ్టీ మెకానిజం డెవలప్ చేయాలని, కాలం చెల్లిన యంత్రాలను మార్చాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో ముందస్తు చర్యలు చేపట్టుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యాజమన్యాలు సమీప గ్రామాల ప్రజలు, నివాసితులతో సత్సంబంధాలు నిర్వహించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించాలని చెప్పారు. వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రశాంత వాతావరణంలో పరిశ్రమలను నిర్వహించాలని సీపీ హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె. ఫక్కీరప్ప, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేశ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణపతి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పలువురు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

జగన్ ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకోవాలి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అనకాపల్లిలో జగన్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన ఆయన రాజకీయ పరమైన విమర్శలు చేసారని విమర్శించారు. ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వ హించిందన్నారు. కేజీ హెచ్ దగ్గర వైసీపీ నేతలు బాధితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్నారు. లీగల్ హెయిర్ లేకుండా చెక్కులు ఇవ్వరని వైసీపీ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల్లో భద్రత లేదని ఎన్నోసార్లు చెప్పినప్పటికీ అప్పటి ప్రభుత్వం భద్రత గురించి పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఆ ఫలితమే ఇప్పుడు ఎస్సెన్షియా ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. జగన్ శవ రాజకీయాల మీద పుట్టి హత్యా రాజకీయాల మీద ఎదిగారన్నారు. తండ్రి చనిపోతే అధికారం కోసం సంతకాలు చేశారని ధ్వజమెత్తారు. 2019లో ఎన్నికలలో బాబాయి శవంతో రాజకీయం చేశారని దుయ్యబట్టారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సేఫ్టీ ఆడిట్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ అబద్ధాలు 100 సార్లు చెపితే ప్రజలు నమ్మరని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ హయాంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుని కేవలం ప్రతిపక్ష పార్టీలకు చెందిన కంపెనీలపై మాత్రమే దృష్టి పెట్టారన్నారు. విశాఖలో ప్రమాదాలు జరగడానికి వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణం అని విమర్శించారు. ఎల్జి ఫార్మా ప్రమాదంలో జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. బాధిత కుటుంబాలకు ఓటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. విశాఖపట్నంలోని భద్రతపై మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. తూర్పు నియోజకవర్గం వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ జగన్ 5 ఏళ్ళు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసాడన్నారు. జగన్ లేనిపోని ప్రేలాపణలు మానుకోవాలని హితవు పలికారు. ఎల్జి పాలిమర్స్ బాధితులకు సమకూర్చిన సమకూర్చిన 100 కోట్ల రూపాయల సంగతి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, జి వి యమ్ సి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం వలన అపోలో ఆసుపత్రిపై చర్యలు

ఆశ్ర వ్యవస్థాపకులు, సుప్రీంకోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వైద్యుల నిర్లక్ష్యం వలన అపోలో ఆసుపత్రి పై చర్యలు తీసుకోవడం జరిగిందని ఆశ్ర (అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్) వ్యవస్థాపకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్క్లబ్లో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వైద్యుల నిర్లక్ష్యం పై కోర్టులో కేసు వేసి వినియోగదారుల రక్షణ చట్టంతో ఒక వినియోగ దారుడు విజయం సాధించి, రూ.21.60 లక్ష్యాలు నష్టపరిహారం సాధించారని తెలిపారు. వైద్య రంగం నిర్లక్ష్యం మీద ఒక వినియోగ దారుడు సాధించిన గొప్ప విజయంగా అభివర్ణించారు. ఒక మహిళ 2011 లో కడుపు నొప్పి కారణంగా అపోలో ఆస్పత్రిలో చేరారన్నారు. గాల్ బ్లాడర్ తొలగించే ఆపరేషన్ చేసినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపారు. అదే ఆసుపత్రి 2020 లో శరీరంలో గాల్ బ్లాడర్ వుందని, అందులో రాళ్ళు వున్నాయని రిపోర్ట్ ఇవ్వడం గమనార్హ మన్నారు. మహిళకు జరిగిన అన్యాయంపై వినియోగదారుల కోర్టు కేసు ఫైల్ చేసి 21.60 లక్షల రూపాయలు నష్ట పరిహారం సాధించినట్లు తెలిపారు. డాక్టర్లు దేవుళ్ళని భావించే రోగులకు న్యాయం చేయాలని కోరారు.లాజరస్ ఆస్పత్రిలో వైద్య నిర్లక్షం వల్ల ఒక రోగి 29 లక్షల నష్ట పరిహారం సాధించమని గుర్తు చేశారు. ఇంకా పలు కేసులు పెండింగ్ ఉన్నాయన్నారు.ఆశ్ర సంస్థ దేశంలోనే అతి పెద్ద వినియోగదారుల పరిరక్షణ సంస్థ అన్నారు. వినియోగదారులకు న్యాయం 2002 లో డిల్లీ లో ప్రారంభ అయ్యిందన్నారు. 2,500 అవగాహన శిబిరాలు, బీమా కేసులు, సేవా లోపం అంశాల మీద 275 కేసులు వేశామన్నారు. ఇటీవలి కాలంలో వైద్య నిర్లక్ష్యం మీద ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సాధారణ కాన్పులకు అవకాశం ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లో గర్భిణీలకు సీజేరియన్ ఆపరేషన్లు కూడా ఎక్కువ జరుగు తున్నాయని, ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్పొరేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు చేయాలని కోరారు. 2023 లో కేసు వేశాం రిపోర్ట్ ల కోసం రూ. 5,250 ఫీజు చెల్లించారన్నారు. డబ్బులే ప్రధానంగా ఆస్పత్రుల యాజమాన్యం వ్యవహరిస్తున్నాయని . సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 70 ఏళ్ల వయసు ప్రాతిపదికన నష్ట పరిహారం ఇస్తారన్నారు. ఆస్పత్రుల్లో నష్ట పోయిన బాధితులకు న్యాయం కోసం సంప్రదించాలని కోరారు. దొండపర్తి రాజమండ్రి సారీ మందిర్ భవనంలో ఆశ్ర కార్యాలయం వుందని తెలిపారు. ఆస్పత్రుల్లో తూనిక యంత్రాలు తూనికలు కొలతలు శాఖ సీళ్ళు లేకుండా బరువులు కొలవడం దారుణమన్నారు. మందుల చీటీలో కూడా వైద్యులు రోగులకు వివరాలు ఇవ్వాలని కోరారు. వైద్య నిర్లక్ష్యం మీద చట్ట ప్రకారం కేసులు వేయొచ్చునని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ఆశ్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయ వాది తోట శత్రుఘ్నుడు, ఆశ్రా సభ్యులు మహ్మద్ ఇక్బాల్, జీ.కిషోర్ కుమార్, ఎం.డి.నజీమ్, జీ శ్యామలా దేవి, పి.హైమా, ఈ. సత్యనారాయణ మూర్తి, పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలి : ఆచార్య కెయస్.చలం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టర్ : ఫార్మా సిటీ ప్రమాదంపై నగరాన్ని సందర్శించి బాధితులను ఆదుకున్నందుకు విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఉత్తరాంధ్రను ప్రత్యేక జోన్ గా ప్రకటించాలని, 370 డి ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, యూపీఎస్సీ పూర్వ సభ్యులు ఆచార్య కేఎస్.చలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాసిన లేఖలో తెలియజేశారు. భవిష్యత్తులో జరిగే ప్రమాదాలను మీ దృష్టికి ప్రభుత్వానికి తీసుకురావాలనుకుంటున్నాము. వైజాగ్ స్టీల్, ఇండస్ట్రియల్ పార్కులు, బల్క్ డ్రగ్స్ తయారీ యూనిట్లు, ఆక్వా మరియు సెజ్ ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా అవసరమైన రాష్ట్రానికి ఆర్థిక మద్దతును విశాఖపట్నం మరియు ఉత్తరాంధ్ర జిల్లాలు అందిస్తున్నాయని మీకు తెలుసు. రాష్ట్ర ఆదాయంలో దాదాపు 5 లక్షల కోట్లు ఈ ప్రాంతం వాటాగా అంచనా వేయబడింది. ఏదేమైనా, పారిశ్రామిక ప్రాంతంలో స్థానికులు సాధారణం లేదా తాత్కాలిక కార్మికులుగా పనిచేస్తున్నారు. లక్షల మంది ఈప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి పోతున్నారు. వైజాగ్ స్టీల్‌తో సహా పారిశ్రామికీకరణ ప్రక్రియ, పారిశ్రామిక అభివృద్ధికి భూముల సేకరణ ప్రక్రియను చూస్తే, ఇప్పటికీ వేలాది మంది నిర్వాసితులుగా తిరుగుతున్నట్లు మీకు తెలుసు. పారిశ్రామికీకరణ స్థానికులకు తగిన విధంగా సహాయం చేయలేదని ఇది మీ దృష్టికి తీసుకురావడానికే ఈ ప్రయత్నం. ఇప్పుడు పారిశ్రామిక ప్రమాదాల రూపంలో మరో ప్రమాదం మన తలపై వేలాడుతున్నది. విశాఖపట్నం పాత, కొత్త జిల్లా మరియు కోస్తా ప్రాంతంతో సహా ఇతర ప్రాంతాలు ఇప్పుడు ఆక్వా కల్చర్‌తో సహా వివిధ పారిశ్రామిక తయారీ యూనిట్లచే పూర్తిగా ఆక్రమించబడ్డాయి. రాంబిల్లి, నక్కపల్లిలో డిఫెన్స్ ప్రాజెక్టుల ద్వారా సేకరించిన 600 హెక్టార్లతో కలిపి ఏపీఐఐసీ, ప్రైవేటు సంస్థలు సేకరించిన మొత్తం భూమి దాదాపు 5 లక్షల హెక్టార్లు ఉంటుందని అంచనా. అంటే పాత విశాఖపట్నం జిల్లాలోని 11.61 లక్షల హెక్టార్ల భూమిలో దాదాపు 40 శాతం భూమి కొన్ని రకాల పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా ఆక్రమించబడి ఉంది. ప్రస్తుత అనకాపల్లి జిల్లాలో వ్యవసాయేతర భూమి మరియు అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున, ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన గాలితో నివసించే ఆవాసాలు చాలా తక్కువగా ఉన్నాయి. మేము మీ దృష్టికి తీసుకురావా లనుకుంటున్న విషయం ఏమిటంటే, ఆ ప్రాంతం ఇప్పటికే పర్యావరణ లోడ్ మోసే సామర్థ్యం యొక్క గరిష్ట స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా తీరం పారిశ్రామిక ప్రాంతాలలో భవిష్యత్తులో ఏవైనా పరిణామాలు చోటు చేసుకుంటే ప్రజల వినాశనానికి గురయ్యే ప్రమాదం ఉంది "రసాయన పరిశ్రమలు ఏదైనా లీకేజీ లేదా మంటలను ఎదుర్కోవటానికి నురుగు, పొడి రసాయనాలను నిల్వ చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. విశాఖపట్నం పరిసరాలు ఇటీవల సంవత్సరాలలో అనేక పారిశ్రామిక ప్రమాదాలను చూశాయి. ప్రతి ప్రమాదం తర్వాత, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుంది . ప్రతిసారి పారిశ్రామిక భద్రతా యంత్రాంగాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గట్టిగా చెబితూ వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 2022లో కొత్త భద్రతా మార్గ దర్శకాలను ప్రవేశపెట్టింది. కర్మాగారాల్లో ప్రమాదకర వాయువులు, ప్రమాదకర రసాయ నాల లీకేజీని నిరోధించడం, పారిశ్రామిక ప్రమాదాల గురించి నివేదించబడినప్పటికి క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు రాలేదని అంటున్నారు. రెడ్ కేటగిరీ కింద వచ్చే మొత్తం 300 యూనిట్లకు థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలి. ఈ నిబంధన కేవలం 41 యూనిట్లకు మాత్రమే వర్తిస్తుంది. భవిష్యత్ అనిశ్చితి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, థర్డ్ పార్టీ పర్యవేక్షణను అనుమతించకుండా పర్యావరణ శాఖలో తక్కువ పెట్టుబడితో ఇది సాధ్యమ వుతుంది. విశ్వసనీయ ఏజెన్సీల నివేదికలను పరిగణనలోకి తీసుకోకుండా తదుపరి విస్తరణను అనుమతించవద్దని కూడా మేము మిమ్మల్ని అభ్యర్థి స్తున్నాము. ఉత్తరాంధ్రను ప్రత్యేక ఆర్థిక మండలిగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీని అందించాలని ఆంధ్రులమైన మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇది ప్రజలకు మానవీయ కోణంలో అభివృద్ధిని సులభతరం చేస్తుంది. ఆర్టికల్ 370డి ప్రకారం వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము.

ఒప్పో ఎఫ్ 27 5జి విడుదల

విశాలాంధ్ర- విశాఖపట్నం : కొత్త హాలో లైట్‌ని కలిగి ఉన్న ఒప్పో స్మార్ట్‌ఫోన్ ఎఫ్ 27 5జి ని భారతదేశంలో విడుదల చేస్తున్నట్లు ఒప్పో ఇండియా ప్రకటించింది. వినే సంగీతానికి అనుగుణంగా స్మార్ట్‌ఫోన్ వెనుక భాగంలో ఎల్ ఈ డి సర్కిల్, అలాగే అధునాతన ఏఐ కెమెరా ఫీచర్లు మీరు స్నేహితులతో షేర్ చేయగలిగిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేయగల సరదా పార్టీ చిత్రాలను కలెక్ట్ చేసు కునేందుకు ఇది అనుమతిస్తుంది. అంబర్ ఆరెంజ్ మరియు ఎమరాల్డ్ గ్రీన్ అనే రెండు రంగుల్లో, 128 జి బి స్టోరేజ్‌తో రూ.22,999లకు మరియు 256 జిబి వేరియంట్‌కు రూ.24,999 ధరలో ఒప్పో ఎఫ్ 27 5జి లభిస్తుంది. నూతన ఒప్పో ఎఫ్ 27 8జి రామ్ 128/256 జిబి రామ్ కాన్ఫిగరేషన్‌లతో లభిస్తుంది.

ఉక్కుపై కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : పోరాటాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన ను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి. ఆదినారాయణ హెచ్చరించారు . కూర్మన్న పాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు శుక్రవారం1290 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి డి ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నాశనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని, దీనిలో భాగమే ఉక్కుకు సొంత గనులు కేటాయించక పోవడమే నని అన్నారు . ఉక్కు కు ప్రధాన ముడి సరుకు ఐన ఐరన్ ఓర్ ను కేంద్ర ప్రభుత్వం ఇవ్వక పోవడం మూలంగా ఉక్కు ఉత్పత్తికి తీవ్ర నష్టం ఏర్పడిందని అన్నారు . ఉక్కు కర్మాగారం ను పూర్తి సామర్థ్యం తో నడపాలని, ఉక్కు కర్మాగారం మనుగడకు అవసరమైన ఆర్థిక వనరులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ రోజు దీక్షల్లో ఏ.ఐటీయూసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మసేన్‌రావు, జె.రామ కృష్ణ , కె.రాజబాబు, తాండ్ర కనక రాజు, బి.ఎంఎల్ నాయుడు, వర ప్రసాద్, చీకటి శ్రీనివాస్‌రావు, వి.కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం : స్థానిక ఆనందపురం రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి.హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారని,ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని,భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మాన వాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరి పడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది.

సర్కిల్ టు సెర్చ్‌తో సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ ఏ55 5జి, గెలాక్సీ ఏ 35 5జీ స్మార్ట్‌ఫోన్‌లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ సామ్‌సంగ్ ప్రతిష్టాత్మక మొబైల్ ఆవిష్కరణలలో ఉత్తమమైన వాటిని అందజేస్తున్నాయి మరియు ఇప్పుడు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో ఇవి వస్తున్నాయి. పరిమిత వ్యవధి ఆఫర్ కింద, గెలాక్సీ ఏ55 5జీ నికర ప్రభావవంతమైన ప్రారంభ ధర రూ. 33999 వద్ద అందుబాటులో ఉంటుంది, అయితే గెలాక్సీ ఏ35 5జీ నికర ప్రభావవంతమైన ప్రారంభ ధర రూ.25999 వద్ద అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ లు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు మరియు ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్ ను కలిగి ఉన్నాయి.

వరల్డ్ ఎంట్రప్రెన్యూర్స్ డే ఇన్ విజ్ఞాన్



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఏ) లో ప్రపంచ పారిశ్రామిక వేత్తల దినోత్సవం సందర్భంగా విజ్ఞాన్ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్స్ మరియు ఎంట్రప్రెన్యూర్స్ డెవలప్మెంట్ సెల్ సంయుక్తంగా పారిశ్రామికవేత్త అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో ఫ్యూట్ గ్లోబల్ సీఈఓ శ్రీనివాస్ ఏఎస్ఇ శాఖ రెండవ సంవత్సరం విద్యార్థులతో పారిశ్రామికవేత్తలపై తన అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల రెక్టర్ వి. మధుసూధన రావు మాట్లాడుతూ వర్క్ షాప్లు విద్యార్థుల జీవితంలో చాలా ముఖ్యమైనవి అని, నిర్దిష్ట సబ్జెక్టుకు సంబంధించిన అంశాల గురించి చర్చిస్తూ, తాజా సమాచారం మరియు కొత్త నైపుణ్యాల గురించి తెలుసుకోవటానికి మంచి అవకాశమనితెలిపారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.సుధాకర్ మాట్లాడుతూ వ్యవస్థాపకత లక్ష్యాలను ప్రోత్సహించడం అనేది నిర్దిష్ట మార్కెట్ అవసరాలను తీర్చే వినూత్న ఉత్పత్తులు లేదా సేవల ద్వారా విలువను సృష్టించడం. 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'స్టార్టప్ ఇండియా' వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఎన్నో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాయని చెప్పారు. ఈ సదస్సులో డాక్టర్ మధుసూదన్ రావు, (ఇన్స్టిట్యూట్ రెక్టర్), డాక్టర్ జే. సుధాకర్ (ప్రిన్సిపాల్), డాక్టర్ ఏ. సంపత్ దక్షిణ మూర్తి (వీసీఐ ఎస్ అధిపతి), డాక్టర్ భరత్ కుమార్ మరియు ఇతర సమన్వయకర్తలు పాల్గొన్నారు.

సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ ప్రధానం

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశపు ప్రముఖ టైర్ తయారీదారు అయిన సియట్ ముంబైలో జరిగిన సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ యొక్క 26వ ఎడిషన్‌తో క్రికెట్ లెజెండ్స్ యొక్క విశేషమైన విజయాలను వేడుక జరుపుకుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం క్రికెటర్లను ఏకం చేసే ప్రపంచ వేదికగా కొనసాగుతోంది మరియు అంతర్జాతీయ మరియు దేశీయ క్రికెట్ రంగాల నుండి అసాధారణమైన ప్రదర్శనలను గౌరవిస్తుంది.ఈ సందర్భంగా ఆర్ పిజి గ్రూప్ చైర్మన్ హర్ష్ గోయెంకా మాట్లాడుతూ, "మేము సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ యొక్క 26వ ఎడిషన్‌ను నిర్వహించిన సందర్భంగా, క్రికెట్ నైపుణ్యాన్ని వేడుక జరుపుకోవడానికి మా నిబద్ధతను కొనసాగించడం పట్ల మేము ఎంతో గర్వపడుతున్నామన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, సియట్ క్రికెట్ రేటింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెటర్ల అసాధారణ సహకారాన్ని గుర్తించడానికి పర్యాయపదంగా మారాయన్నారు.

గణేశ్ మండపాలకు అనుమతి తప్పనిసరి : కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : గణేశ్ మండపాలు పెట్టేందుకు అనుమతులు తప్పనిసరని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ మీటింగు హాలులో పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పొల్యూషన్ బోర్డులు జారీ చేసిన నిబంధనలను అందరూ పాటించాల్సిందేనని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితంగా వేడుకలను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. విగ్రహాల తయారీ, అలంకరణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను వాడొద్దని సూచించారు. పీవోపీ విధానంలో అలంకరణ, ఇతర ప్రక్రియలను నిర్వహించవద్దన్నారు. చెరువులు, కాలువలు కలుషితం కాకుండా విగ్రహం పెట్టిన చోటే నిమజ్జనం చేసే విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. వాయు, శబ్ద, జల కాలుష్యం లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొందామని సమావేశంలో భాగంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రజలు పర్యావరణహిత వేడుకుల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అనుమతుల జారీకి కలెక్టరేట్లో సింగిల్ విండో డెస్కు

గణేశ్ మండపాలు పెట్టుకునేందుకు, ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అనుమతులు జారీ చేసేందుకు గాను కలెక్టరేట్లో సింగిల్ విండో డెస్కు ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల 25వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు, జీవీఎంసీ, విద్యుత్, పొల్యూషన్ తదితర విభాగాల అధికారులతో సింగిల్ విండో డెస్కు పని చేస్తుందని, అన్ని రకాల నిబంధనలను పాటించి అనుమతులు జారీ చేస్తారని స్పష్టం చేశారు.